**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శనివారం 9 నవంబర్ 2024 పేజీలు :6 వెల : 2.00

## యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో సీఎం రేవంత్ రెడ్డి

# వేద పండితులు వేద ఆశీర్వచనం



**మన వార్త** ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో సీఎం రేవంత్ రెడ్డి గడిపారు. తన బర్త్డే సందర్భంగా స్వామివారిని దర్శించుకుని సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి మూసీ పరివాహక ప్రాంతంలో ఇవాళ పాదయాత్ర నిర్వహించారు.హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తో పాటు స్థానిక నేతలు సాదర స్వాగతం పలికారు. యాదగిరిగుట్ట హెలిప్యాడ్ నుంచి ప్రెసిడెన్షియల్ సూట్‌రూమ్‌కి వెళ్లిన సీఎం, విష్ణు పుష్కరిణి వద్ద నీళ్లను తలపై చల్లుకుని స్నాన సంకల్పం చేశారు. సంప్రదాయ దుస్తులు ధరించి ఆలయానికి చేరుకున్న సీఎం రేవంత్ కు ఆలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు.ఆలయ ప్రాంగణంలో అఖండ దీపారాధనను ముందుగా దర్శించుకున్నారు. దీపం వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానాలయంలో సీఎం రేవంత్ రెడ్డికి ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం పలికారు. ఆయన వెంట మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, తుమ్మల, పొన్నం, కొండా సురేఖ ఉన్నారు. తర్వాత ప్రెసిడెన్షియల్ సూట్ లో యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై వైటీడీఏ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఆ తర్వాత వలిగొండ మండలంలో మూసీ ప్రవహించే సంగెం బ్రిడ్జి వద్దకు ముఖ్యమంత్రి చేరుకున్నారు. సీఎం పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డిలు దగ్గరుండి పర్యవేక్షించారు. సీఎం పర్యటన కోసం 2వేల మందితో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు.

## మానవ అక్రమ రవాణా కేసు..

# ఆరుగురికి యావజ్జీవం




**మన వార్త** బంగ్లాదేశ్‌కు చెందిన యువతులను మానవ అక్రమ రవాణా చేసిన ఆరుగురికి ఎన్ఐఏ స్పెషల్ కోర్టు యావజ్జీవ కారాగారశిక్ష విధించింది.దీనితో పాటు దోషులకు రూ.24 వేల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించింది. ఈ విషయాన్ని ఎన్ఐఏ అధికారులు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు.హైదరాబాద్ కు చెందిన మహ్మద్ యూసుఫ్ ఖాన్, అతని భార్య బితి బేగంతో పాటు సోజిబ్, రుహుల్ అమిన్ ధలి, మహ్మద్ అబ్దుల్ సలాం, షిలి ఖాతున్ ఒక గ్యాంగ్‌గా ఏర్పడ్డారు. బంగ్లాదేశ్ నుంచి యువతులను అక్రమ రవాణా చేసేవారు. 2019లో బంగ్లాదేశ్‌కు చెందిన ఓ మైనర్‌ను ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి దేశానికి అక్రమంగా తీసుకొచ్చారు. మానవ అక్రమ రవాణా గురించి సమాచారం అందుకున్న ఎన్ఐఏ అధికారులు.2019 ఆగస్టులో పాతబస్తీ ఛత్రినాక పోలీస్ స్టేషన్ లో కందికల్ గేట్, ఉప్పుగూడలో ఆపరేషన్లు చేసి ఐదుగురు బాలికలను రక్షించారు. ఛత్రినాక పీఎస్‌లో రిజిస్టర్ అయిన ఎఫ్ఐఆర్ ఆధారంగా అదే ఏడాది సెప్టెంబరులో ఎన్ఐఏ కోర్టు దర్యాప్తు చేసింది. 2020 మార్చి10న అధికారులు కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. విచారించిన కోర్టు.. ఆరుగురు నిందితులను దోషులుగా తేల్చింది. యావజ్జీవ జీవితఖైదు, జరిమానా విధించింది.

## కొడుకు డబ్బులు ఇవ్వడం లేదని తల్లి కిడ్నాప్



**మన వార్త** వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం... నిజామాబాద్ జిల్లా బోధన్‌కి చెందిన పల్లపు శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులతో కొన్నేళ్ల క్రితం జీవనోపాధి కోసం కొడిముంజ వచ్చి నివాసం ఉంటున్నాడు. శ్రీనివాస్ ఇటీవల సోదరుడు శ్రీధర్‌తో కలిసి ఛత్తీస్‌గఢ్‌లో కూలీ పనికి వెళ్లాడు. ఈ క్రమంలో మహారాష్ట్రకు చెందిన గుత్తేదారు లాలూ నాగోరావు దయారంగలోడ్‌తో చెరకు పంట కోతకు కూలీలను సమకూర్చుతానని ఒప్పందం కుదుర్చుకొని రూ. 3.80 లక్షలు తీసుకున్నాడు. ఒప్పందం ప్రకారం చెరకు పంట కోతకు కూలీలను సమకూర్చకపోవడంతో గుత్తేదారు శ్రీనివాస్‌ని డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగాడు. డబ్బులు ఇవ్వడంలో జాప్యం చేయడం, ఫోన్ చేసినా స్పందించకపోవడంతో గుత్తేదారు తన భార్య పంచతుల, మరో నలుగురు వ్యక్తులతో కలిసి బుధవారం సాయంత్రం శ్రీనివాస్ ఇంటికి వచ్చి అతని కుటుంబ సభ్యులపై దాడి చేశాడు. శ్రీనివాస్ ఇక్కడ లేడని చెప్పినా వినిపించుకోలేదు. శ్రీనివాస్ భార్యను తీసుకెళ్లడానికి ప్రయత్నించగా ఆమె తప్పించుకొని పక్కింటికి వెళ్లి దాక్కోగా తల్లి భీమాబాయ్‌ని బలవంతంగా కారులో ఎక్కించుకొని తీసుకెళ్లారు.భీమాబాయ్ మనవడు వెంకటేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కిడ్నాప్ కేసు నమోదు చేసిన పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి ఇద్దరు నిందితులను మహారాష్ట్రలోని నాందేడ్‌లో పట్టుకొని వేములవాడ పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చారు. భీమాబాయ్‌ని కుటుంబ సభ్యులకు అప్పగించి నిందితులు నాగోరావు దయారంగలోడ్, అతని భార్య పంచతులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. మిగతా నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పేర్కొన్నారు.


# 2 రోజుల్లో ప్రియురాలితో పెళ్లి

## కట్నం డబ్బులతో వరుడు జంప్




**మన వార్త** తెల్లారితే పెళ్లి ఉండగా, కట్నం డబ్బులతో వరుడు కనిపించకుండా పోయాడు. మారేడుపల్లి చెందిన యువతి, కొంపెల్లికి చెందిన సందీప్ ప్రేమించుకున్నారు.పెద్దలను ఒప్పించి పెళ్లికి కూడా సిద్ధమయ్యారు. మూడు నెలల క్రితం వీరికి నిశ్చితార్థం జరగగా, ఈ నెల 8న పెళ్లికి ముహూర్తం నిర్ణయించారు. కట్నం కింద వరుడికి యువతి తల్లిదండ్రులు ముందే రూ.10 లక్షలు చెల్లించారు. శుక్రవారం పెళ్లి ఉండడంతో ఏర్పాట్లపై అడిగేందుకు వరుడికి యువతి కుటుంటసభ్యులు బుధవారం ఫోన్ చేశారు. ఫోన్ స్విచాఫ్ రావడంతో?అతడి కుటుంబ సభ్యులను సంప్రదించగా, వరుడు కనిపించట్లేదని చెప్పారు. దీంతో కావాలనే ఇంటి నుంచి పారిపోయి వరుడు తమను మోసం చేశారని వధువు కుటుంబసభ్యులు మారేడుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సర్వే అంటారు.. సర్వం దోచేస్తారు!



**మన వార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేపైనా సైబర్ నేరస్థుల కన్నుపడింది. సర్వేలో భాగంగా అడిగిన వివరాలు ఆన్‌లైన్‌లో సమర్పించాలని, కొన్ని ధ్రువపత్రాలు పంపాలంటూ ప్రజలకు వల విసిరేందుకు సిద్ధమవుతున్నారు. తర్వాత వాటి ద్వారా ఖాతాల్లోని సొమ్మును ఊడ్చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కుటుంబ వివరాలు సేకరించేందుకు ఫోన్ చేశామని, అడిగిన పత్రాలు ఇవ్వాలంటూ కాల్స్ వస్తున్నట్లు సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.లింకులు, ఏపీకే ఫైల్స్‌తో గాలం... సర్వేలో భాగంగా కాల్ చేస్తున్నామని, ఆధార్, పాన్ తదితర గుర్తింపు పత్రాలు పంపాలని, లేనిపక్షంలో తాము పంపించే లింకును క్లిక్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని నేరగాళ్లు నమ్మిస్తారు. వాట్సప్‌నకు వెబ్ లింకులు, ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ ఫైల్స్ పంపిస్తారు. వాటిని క్లిక్ చేస్తే ప్రమాదకర యాప్‌లు డౌన్‌లోడ్ అవుతాయి. వాటిద్వారా ఫోన్‌లోని ఫొటోలు, బ్యాంకు ఖాతా, పాస్‌వర్డులు తదితర వివరాలు నేరస్థుల చేతుల్లోకి వెళ్తాయి. సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతాల్లో నుంచి డబ్బును తస్కరించడంతో పాటు ఫొటోలను మార్ఫింగ్ చేసి బెదిరింపులకు పాల్పడే ప్రమాదముంటుంది.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## ములుగు జిల్లాలో మావోయిస్టు

# డంపు స్వాధీనం



**మన వార్త** మావోయిస్టులు భద్రపర్చుకున్న డంపు, మందుగుండు సామగ్రిని ములుగు జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ శబరీశ్ వివరాలను వెల్లడించారు. ఎస్పీ కథనం ప్రకారం.. తాడ్వాయి మండలం బంధాల రిజర్వ్ అటవీ ప్రాంతంలోని ఒడ్డుగూడెం గ్రామ సమీపంలోని వెట్టెవాగు వద్ద సీపీఐ మావోయిస్టు ఆయుధాల డంపు ఉన్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో శుక్రవారం ఉదయం ములుగు జిల్లా పోలీసులతోపాటు బీడీటీం బృందాలు అనుమానాస్పద ప్రాంతానికి చేరుకొని సోదాలు నిర్వహించాయి. సీపీఐ మావోయిస్టులు అమర్చిన ఆయుధాల డంపును గుర్తించాయి. అందులో రెండు ఎస్ఎల్ఆర్ తుపాకులతోపాటు 165 రౌండ్ల తూటాలు, ఒక స్ప్రింగ్ ఫీల్, రెండు ఎస్ఎల్ఆర్ మ్యాగ్జిన్ల పౌచ్‌లను స్వాధీనం చేసుకున్నారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోతే ప్రభుత్వం ద్వారా పునరావాసం కల్పిస్తామని ఎస్పీ వెల్లడించారు. ఆయన వెంట ఏఎస్పీ రవీందర్, సీఐ రవీందర్, ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సిపిఆర్ పై అవగాహన...



**గంభీరావుపేట నవంబర్ 8 (మన వార్త ప్రతినిధి)** గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున రోడ్డు భద్రత మరియు విలేజ్ కమిటీ ఆధ్వర్యంలో సి పి ఆర్ పై అవగాహన సదస్సు తేదీ 8 నవంబర్ 2024 రోజున రోడ్డు భద్రత మరియు విలేజ్ కమిటీ ఆధ్వర్యంలో లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మరియు ఎస్సై జై శివకుమార్ వారు ప్రథమ చికిత్స, రోడ్డు ప్రమాదాలు, గుండెపోటుకు సంబంధించిన సి పి ఆర్ పై అవగాహన సదస్సులు వివిధ గ్రామాలలో రాజేశ్వరరావు కాలనీ, గోరంటాల, గంభీరావుపేటలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజలకు పలు సూచనలు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఎస్సై జై శివకుమార్ సిహెచ్ఓ రమేష్ , ఏ ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి మరియు వైద్య సిబ్బందితో పాటు ఏఎన్ఎం రాణి, జ్యోతి నాతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి



**శంకరపట్నం:నవంబర్ 08(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కీశే,, పొన్నం శ్రీనివాస్ కూతురు ఐశ్వర్య- సాయి ప్రణయ్ ల వివాహం శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో శుక్రవారం జరగగా మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, బీసీ సెల్ ప్రెసిడెంట్ నాంపెల్లి తిరుపతి,మండల ప్రధాన కార్యదర్శి దుర్గపు తిరుపతి,కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షులు మొలంగూరి సదానందం,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారి తిరుపతి,వంగ సత్యనారాయణ,బొంగోని శ్రీనివాస్,కీసరి సంపత్,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహమ్మద్ ఇసామొద్దీన్,మహమ్మద్ షారుక్,పూరేళ్ళ ప్రశాంత్,భూమా ప్రవీణ్,కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

# వాహనాలు తనిఖీ చేస్తూ దొంగలను పట్టుకున్న పోలీసులు




**జహీరాబాద్, నవంబర్ 8 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం పస్తాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద నవంబర్ 8 శుక్రవారం ఉదయం జహీరాబాద్ పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తూ దొంగలను పట్టుకున్నట్లు జహీరాబాద్ డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ ఉత్తర్వుల మేరకు పట్టణ సిఐ శివలింగం ఆధ్వర్యంలో పట్టణ ఎస్ఐ కాశీనాథ్, చిరాగ్పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లు నర్సింలు, జైపాల్ రెడ్డి, పి నర్సింలు, కానిస్టేబుల్ సయ్యద్ అస్లం లతో కలిసి పస్థాపూర్ ఎక్స్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రెడ్ కలర్ పల్సర్ మోటార్ సైకిల్ పై వస్తున్న ముగ్గురు వ్యక్తులను ఆపి విచారించారని డిఎస్పీ తెలిపారు. విచారణలో ముస్తాక్ హుస్సేన్ తండ్రి యండి మక్బూల్ హుస్సేన్ (31), సిరిసిగి మహేష్ తండ్రి అంజన్న (21), గాజుల పవన్ రెడ్డి తండ్రి శ్రీనివాస్ రెడ్డి (24) అను ఈ ముగ్గురు జహీరాబాద్ మండలం హొతి బి గ్రామానికి చెందిన వారిగా గుర్తించామన్నారు. ముగ్గురిపై అనుమానం వచ్చి విచారించగా వారు ఆన్లైన్ గేమ్ లకు అలవాటు పడి తాళం వేసిన ఇండ్లలో దొంగతనానికి పాల్పడి, దొంగలించిన వెండి, బంగారం ఆభరణాలు అమ్మి, వచ్చిన డబ్బుతో గేమ్స్ ఆడినట్లు తెలిపారన్నారు. గొడిగార్ పల్లి లోని ఒక ఇంట్లో, ఈ నెల 11 న జహీరాబాద్ పట్టణం లోని వెంకటేశ్వర కాలనిలో సయ్యద్ మహమ్మద్ అలీ తన ఇంటి తాళం వేసి భార్యతో మోటార్ సైకిల్ పై వెలుతున్నది చూసి, ఈ ముగ్గురు కలిసి ఇంటి తాళం, బీరువా పగుల గొట్టి బంగారు ఆభరణాలు దొంగలించినట్లు తెలిపారు. దొంగల వద్ద 12 లక్షల 50 వేల విలువ గల ఆభరణాలతో పాటు, 10 వేల రూపాయలు నగదు స్వాదీనం చేసుకున్నట్లు వివరించారు.

# విలువైన వస్తువులు ఇంట్లో పెట్టుకోవద్దు

**-డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి**



**జహీరాబాద్, నవంబర్ 8 (మన వార్త):** విలువైన వస్తువులు, ఆభరణాలు ఇంట్లో పెట్టుకోవద్దని జహీరాబాద్ డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి ప్రజలకు సూచించారు. నివాస గృహాల్లో కానీ, వ్యాపార దుకాణా లల్లో కానీ విలువైన వస్తువులు, అధిక మొత్తం నగదు డబ్బులు పెట్టుకోవద్దని అన్నారు. అవసరం ఉన్న చోట సీసీ కెమెరాలు అమర్చుకోవాలని, విలువైన వస్తువులు కాపాడుకోవడంలో సీసీ కెమెరాలు సహకారంగా ఉంటాయని తెలిపారు. తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రజలు పోలీసులకు అండగా ఉండాలని డిఎస్పీ కోరారు.

# కల్తీ విత్తనాలతో నష్టపోయిన రైతులు

**-నష్టపరిహారం అందించాలని వేడుకోలు..**



**శాయంపేట (మనవార్త నవంబర్ 08)** శాయంపేట మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామ శివారు ప్రాంత రైతులు కల్తీ విత్తనాలతో మోసపోయారు.అధిక దిగుబడి వస్తుందనే ఆశతో వరి పంట వేస్తే పంట మొత్తం కల్తీగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు చెప్పిన వివరాల ప్రకారం శాయంపేటలోని శ్రీ సాయి ఫర్టిలైజర్స్ లో యశోద కంపెనీకి చెందిన జైశ్రీరామ్ విత్తనాలను రసీదులతో కొనుగోలు చేసినట్లు తెలిపారు.ఆ పంటకి ఎరువులు, నీరు సమృద్ధిగానే అందించినా ఆ వరి పంటకు అక్కడక్కడ మాత్రమే 50 శాతం పొట్ట కొచ్చినట్లు తెలిపారు. మిగతా పొలం కల్తి విత్తనాలుగా దర్శనమిచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు మెమోరాండం ద్వారా తెలియపరచినట్లు తెలిపారు.వారు సందర్శించి కల్తీ జరిగిందని ఒప్పుకున్నట్లు తెలిపారు.చుట్టుపక్కల రైతుల పొలాలు కోయడానికి సిద్ధంగా ఉన్నాయని నియోజకవర్గ ఎమ్మెల్యే, అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు శంకరరావు, మొగిలి, రామయ్య, రాజేందర్, రాజన్న, ఐలయ్య, రామయ్య, నిరంజన్ రావు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నిజాంపేట్, నవంబర్ 8(మన వార్త ప్రతినిధి రాజు)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నాయకులు కార్యకర్తలతో కలసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, డా. అవిజె జేమ్స్, మాజీ కార్పొరేటర్ల పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, బేకు శ్రీనివాస్, గడ్డం రాజేందర్ రెడ్డి, డివిజన్ నాయకులు లాయక్, గణేష్, పెరికె శివ, పండరి, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, రాధాకృష్ణ, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, పద్మ రావు మరియు , మైనారిటీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి మరియు ఎస్టీ సెల్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు జెడ్.పి.హెచ్.ఎస్ కొత్తపల్లి విద్యార్థులు ఎంపిక



**గంభీరావుపేట నవంబర్ 8 మనవార్త ప్రతినిధి** ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 14 ఇయర్స్ హ్యాండ్ బాల్ పోటీలు కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో నవంబర్ 5వ తేదీన నిర్వహించడం జరిగింది. దీనిలో జడ్పిహెచ్ఎస్ కొత్తపల్లి విద్యార్థులు ఏ ప్రణతి నైన్త్ క్లాస్,ఎస్ సంజన ఎయిత్ క్లాస్, ఎస్ రాజేష్ ఎయిత్ క్లాస్, ఏ క్రిస్సిక సెవెంత్ క్లాస్ నలుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి పిడి భాను గారు తెలియజేయడం జరిగింది. ఎంపిక కాబడిన క్రీడాకారులు నవంబర్ 7 నుండి 9 వరకు సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఇందులో భాగంగా జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి హెడ్మాస్టర్ వెంకట రామారావు సార్ ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు కోచ్ భాను గారిని ఎంపిక కాబడిన క్రీడాకారులను అభినందించడం జరిగింది. రాష్ట్రస్థాయి క్రీడలలో మంచి ప్రతిభ కనబరచాలని సూచించడం జరిగింది.

# నిజాంపేట్ లో నూతన ఐ ఎన్ టి యు సి మహిళా విభాగ కార్యాలయం ప్రారంభం



**నిజాంపేట్,నవంబర్ 8 (మన వార్త ప్రతినిధి రాజు)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ పరిధిలోని రాజీవ్ గృహ కల్పలో ఏర్పాటు చేసుకున్న నూతన ఐ ఎన్ టి యు సి మహిళ విభాగం కార్యాలయన్ని ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డా. అంబటి కృష్ణమూర్తి మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం కార్మికులను ఉద్దేశిస్తూ పారిశ్రామిక వాడలో సంస్థలో కార్మికులకు ఎటువంటి ఆపదలు ఎదురుకున్న ప్రతి ఒక్క సంస్థలో కార్మికులకు ఈఎస్ఐ మరియు పిఎఫ్ మినిమమ్ వేజ్ జీతం వారికీ చెల్లించకపోతే ఐ ఐ ఎన్ టి యు సి కార్మికుల పక్షాన ఎల్లవేళలా తోడుంటారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు గుంజ శ్రీనివాస్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సతీష్ బాబు, జాయింట్ సెక్రటరీ బి . లలిత, రాష్ట్ర ఐ ఎన్ టి యు సి మహిళ అధ్యక్షురాలు జ్యోతి చౌదరి, మేడ్చల్-మల్కాజ్గిరి డిస్ట్రిక్ట్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు అనిల్ రెడ్డి, మేడ్చల్-మల్కాజ్గిరి డిస్ట్రిక్ట్ ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి సుజాత యాదవ్, కొంపల్లి మున్సిపాలిటీ ఐ ఎన్ టి యు సి అధ్యక్షురాలు కె . లలిత, బాచుపల్లి మండలం అధ్యక్షులు రాధ,

# గంభీరావుపేట లో ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**గంభీరావుపేట నవంబర్ 8 మన వార్త ప్రతినిధి** కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారిజన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి భారీ కటౌట్ ను ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది తధానంతరం 700 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ సీతారాముల వారి గుడిలో ముఖ్యమంత్రి పేరు మీద అర్చన కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంభీరావుపేట మండల ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ నాయకుల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. రేవంత్ రెడ్డి ప్రజా పోరాటాల ద్వారా ప్రతిపక్షంలో ఉండి దొరల పాలనలో గడీలలో బందీ అయిపోయిన తెలంగాణ సమాజాన్ని తెలంగాణ తల్లిని విముక్తి చేయడానికి అలుపెరగని పోరాటం చేసి కుటుంబ పాలనను కొనసాగిస్తున్న కేసీఆర్ని గద్దె దించడం ద్వారా తెలంగాణ బడుగు బలహీన వర్గాల ప్రజలు స్వేచ్ఛగా మరియు ఆత్మాభిమానంతో జీవించగల గలరని కష్టపడి తెలంగాణ ప్రజల యొక్క గుండెలను గెలిచి 9 సంవత్సరాలు నిరంకుశ పాలనను అంతమొందించి జాతీయ నాయకుల సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆరు ఆరోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని దేవుని ప్రార్థించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి మాజీ ఎంపిటిసి పరుశరాములు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగి స్వామి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆరు లచ్చయ్య జంగం రాజు బాలకిషన్ గోపగారి లక్ష్మీనారాయణ మహమ్మద్ ఆజం నాంపల్లి గుడికాడ బాలయ్య పిట్ల వెంకటి కోటలింగం అక్క పెల్లి బాలయ్య వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు పాప రాజు గౌడ్ సంతోష్ గౌడ్ లచ్చయ్య మెడ భాస్కర్ రవి సత్యం అజ్మీర భాస్కర్ గుడి కాడి కుమార్ శ్రీనివాస్ ఉదయ శంకర్ నల్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మహాపాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**గంభీరావుపేట నవంబర్ 8 మనవార్త ప్రతినిధి** మహాపాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎడ్ల రాజకుమార్ మరియు జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి రోడ్ల రామచంద్రం హాజరైనరు జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా ఈనెల 19 ,20 తేదీలలో జాతీయ మాల మాహనాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ చేపట్టిన మహా పాదయాత్ర సిరిసిల్ల నుండి బయలుదేరడం జరుగుతుంది మాలలు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయగలరని పిలుపునివ్వడం జరుగుతుంది. రాష్ట్ర అధికార ప్రతినిధి ఎడ్ల రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆగస్టు 1 ప్రజాస్వామ్యానికి చీకటి రోజు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జీల ధర్మాసనం 6-1 మెజార్టీతో ఎస్సీ/ ఎస్టీ వర్గీకరణ రాష్ట్రాల పరిధిలో చేసుకోవచ్చని ఇచ్చిన గైడ్లైన్స్ అంబేద్కర్ ఆశయాలపై గొడ్డలిపెట్టుగా మారింది రాజ్యాంగ మౌలిక సూత్రాలను దెబ్బకొట్టేలా న్యాయస్థానాలు కూడా రాజకీయ ప్రభావితం కావడం దురదృష్టకరం మనువాద వారసులు దళితుల్ని విభజించి వారిని రాజ్యాధికారం నుండి దూరం చేయడం వల్ల అగ్రకులాల ఆధిపత్యాన్ని కొనసాగించవచ్చునని దళితుల్ని కేవలం ఓటు బ్యాంకుగా చూసే కుట్రలకు తెరలేపారు. ఈ రాష్ట్రంలో మాలల జనాభా తక్కువ అని ఒక అసంబద్ధ ఆశాస్త్రీయమైన లెక్కలు చూపిస్తూ రాజకీయ పార్టీలను ప్రభుత్వాలను బ్లాక్ మెయిల్ చేస్తూ ఒక వర్గం పనికట్టుకొని సమాజాన్ని తప్పుదారి పట్టిస్తుంది. ఆర్టికల్ 341 లో అంబేద్కర్ రిజర్వేషన్లను పొందుపరిచారు. ఈ మాలల మహాపాదయాత్రలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు మాలలు మాల ఉద్యోగులు మేధావులు విద్యార్థులు యువత కవులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రాజ్ కుమార్ నర్మల గ్రామ శాఖ అధ్యక్షులు బండి రాజు దోసల వెంకటరాజం గొర్రె కిషోర్ దోసల శంకర్ కడారి సత్యం మేడ భాస్కర్ నాందేడ్ అనిల్ కుమార్ దోసల రామచంద్రం రాగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కమలాపూర్ నవంబర్ 08(మనవార్త ప్రతినిధికళ్యాణ్ )** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో బస్టాండ్ కూడలిలో వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం చరణ్ పటేల్ కేక్ కట్ చేసి కార్యకర్తలందరికీ పంచారు. ఈ సందర్భంగా చరణ్ పటేల్ మాట్లాడుతు సీఎం రేవంత్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని అలాగే పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారని అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఫ్రీ గా ఇస్తున్నారని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ మరియు స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారని ఇచ్చిన హామీల్లో మిగతా హామీలు కూడా అమలు చేస్తారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్ తౌటం రవీందర్, మౌటం కుమారస్వామి, కాంగ్రెస్ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని పట్టుకు ఎక్సైజ్ అధికారులు



**జహీరాబాద్, నవంబర్ 8 (మన వార్త):** అక్రమంగా గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నట్లు ఎక్సైజ్ జహీరాబాద్ అధికారులు పత్రికా ప్రకటనలో తెలిపారు. జి శ్రీనివాస్ రెడ్డి అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ మెదక్ డివిజన్ సంగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తేదీ 7 నవంబర్ 2024 రోజున అక్రమంగా ఎండు గంజాయి వ్యాపారం చేపడుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు కె శ్రీనివాసరావు అసిస్టెంట్ సూపరిండెంట్ ఎన్ఫోర్స్మెంట్ మెదక్ డివిజన్ ఆధ్వర్యంలో పాస్తాపూర్ ఎక్స్ రోడ్ జహీరాబాద్ దగ్గర గల ఉత్తమ్ ఎంక్లేవ్ వెంచర్ వద్ద వాహన తనిఖీలు చేశారు. ఈ తనిఖీలో అనుమానాస్పద వ్యక్తి దగ్గర తన ద్విచక్ర వాహనం స్ప్లెండర్ బైక్ నంబర్ ఎపి 23 ఏఎఫ్ 2722 పై ఎండు గంజాయితో పట్టుబడ్డాడు. ద్విచక్ర వాహనం ను తనిఖీ చేయగా 1.345 కేజీల ఎండు గంజాయి లభ్యమైనట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపినారు. పట్టుబడిన వ్యక్తి షేఖ్ రేహమత్ అహమద్ తండ్రి షేఖ్ అహమద్, మహారాష్ట్ర రాష్ట్రం కాగా ప్రస్తుతం జహీరాబాద్ పట్టణంలో నివసిస్తూ, బీదర్లో గంజాయి కొని ఇక్కడ అధిక ధరకు అమ్ముతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ రైడ్‌లో పాల్గొన్న అధికారులు సిఐ బి గాంధీనాయక్, ఎస్ఐ బి యాదయ్య, హెడ్ కానిస్టేబుల్ యండి అలీమ్, కానిస్టేబుల్ డి మల్కయ్య, అనిల్ కుమార్ లు ఉన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి బర్త్ డే వేడుకలు



**శాయంపేట ( మన వార్త నవంబర్ 08 )** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 55వ జన్మదినం సందర్భంగా శాయంపేట మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ ఆయిత ప్రకాష్ రెడ్డితో కలిసి కేకు కోసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్దిస్తున్నట్లు తెలిపారు.ప్రజల గుండెల్లో వారు చిరస్థాయిగా నిలిచిపోవాలని కోరుకున్నారు.ప్రజా పాలనలో రైతుల సంక్షేమం కొరకు చేపడుతున్న అన్ని కార్యక్రమాలను అమలు పరుస్తూ, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం కు ఎమ్మెల్యే బర్త్ డే విషెష్ తెలిపారు. ఈ కార్యక్రమ%శీ%లో మండల పార్టీ అధ్యక్షులు దుదిపాల బుచ్చిరెడ్డి,అధికార ప్రతినిది చింద%శీ% రవి నాయకులు చల్ల చక్రపాణి, బాసాని చంద్ర ప్రకాష్,పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, కందగట్ల రవి, కట్టయ్య,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్



**నవంబర్ 8 మన వార్త ప్రతినిధి** రంగారెడ్డి జిల్లాతలకొండపల్లి మండలం, రాంపూర్ గ్రామానికి చెందిన తిక్కల వెంకటయ్య తండ్రి పేరు లక్ష్మయ్య ఈరోజు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, స్థానిక జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా సీకులు సిమెంట్, ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కిధన్యవాదాలుతెలిపారు. ఈకార్యక్రమంలోసింగిల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్,మాజీ ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీశైలం యాదవ్, శావుక రవి, జంగయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారులి

## మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి



**ఇల్లంతకుంట నవంబర్: 08(మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ముస్కాన్ పేట మాజీ ఎంపీటీసీ సావనపెల్లి వనజ అనీల్ తండ్రి సావనపెల్లి రాజెల్లయ్య ఇటీవల మృతి చెందగా మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వారి కుటుంబాన్ని పరామర్శించి,మృతుడు రాజెల్లయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎంద్రచందన్. అంతగిరి మాజీ ఉపసర్పంచ్ బుర్ర బాలకిషన్ యాదవ్. మరియు కేటీఆర్ సేన మానకొండూరు నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షులు ఓర్పుల రాములు యాదవ్. గొల్లపెల్లి సత్యం మండల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీ అవార్డ్స్ 2023 ప్రశంస పత్రాన్ని దక్కించుకున్న నవ లిమిటెడ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 8 (మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నవ లిమిటెడ్ హైదరాబాదులో హెచ్.ఐ.సి.సి వేదికగా జరిగిన తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీ అవార్డు-2023 కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మాత్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా నవ లిమిటెడ్ ప్రతినిధులు కంపెనీ సెక్రెటరి మరియు వైస్ ప్రెసిండెంట్ వి.ఎస్. ఎన్ రాజు, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ సుల్తాన్స్ఫోగ్ మరియు జనరల్ మేనేజర్ సి.యస్.ఆర్ యం.జి.యమ్ ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీ అవార్డ్స్ 2023 ప్రశంస పత్రాన్నిఅందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిలో నవ లిమిటెడ్ చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డు దక్కిందని వైస్ ప్రెసిడెంట్ మరియు రేర్ అడ్మిరల్ ఎల్.వి శరత్ బాబు.

## శ్రీ మిత్ర ఫౌండేషన్ శాయంపేట మండల కన్వీనర్ గా కొత్తగట్టు సాయి ముదిరాజ్



**శాయంపేట (మన వార్త నవంబర్ 9)** విద్య,వైద్యం,సంక్షేమం,పేదవారికి సేవ చేయడమే లక్ష్యంగా ఏర్పడిన శ్రీ మిత్ర ఫౌండేషన్ శాయంపేట మండల కన్వీనర్ గా కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన కొత్తగట్టు సాయి ముదిరాజ్ ను శ్రీ మిత్ర ఫౌండేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్ నియమించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గా ఎన్నికైన కొత్తగట్టు సాయి ముదిరాజ్ మాట్లాడుతూ పేదవారికి సాయం చేయడానికి ఒక అద్భుతమైన అవకాశం ఇచ్చిన శ్రీ మిత్ర ఫౌండేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్ కు ధన్యవాదములు తెలియజేశారు.

## శంకరపట్నంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**శంకరపట్నం:నవంబర్ 08:(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలు శుక్రవారం శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపీసీసీ సభ్యులు మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి ముఖ్యమంత్రి పాటుపడుతున్నారని కొనియాడారు. రాబోయే రెండు సంవత్సరాలలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## నమస్తే తెలంగాణ రిపోర్టర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సతీష్



**సైదాపూర్ నవంబర్:8(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం నమస్తే తెలంగాణ రిపోర్టర్ అనగోని తిరుపతి రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయాన్ని తెలుసుకొని శుక్రవారం రోజున హుస్నాబాద్ మాజి ఎంఎల్ ఎ సతీష్ కుమార్ పరామర్శించారు రోడ్డు ప్రమాదానికి కారణాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, మండల ఉపాధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి,మాజీ వైసీపీ శ్రీధర్ రెడ్డి. సుద్దాల నర్సింగ్. గ్రామ శాఖ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాదిగ జర్నలిస్టులకి ఇండ్ల స్థలాలు కేటాయించాలి



**హసన్పర్తి నవంబర్ 8(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** తెలంగాణ మాదిగ జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించాలనీ ఎమ్మెస్పి రాష్ట్ర నాయకులు పుట్ట రవి అన్నారు. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పుట్ట రవి మాదిగ పాల్గొని మాట్లాడుతూ మాదిగ జర్నలిస్టుల ఫోరం (ఎంజెఎఫ్) హసన్పర్తి మండల అధ్యక్షునిగా సందెల రాజు మాదిగ ను నియమించిన విషయం తెలిసిందే కానీ వీరికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదరణ లేనందున ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి (ఎంజెఎఫ్) మండల కమిటీకి ప్రభుత్వ స్థలంలో ఇండ్ల స్థలాలు ఏర్పాటు చేయాలని ఇప్పుడు రాబోవు ఇందిరమ్మ పథకం వర్తింప చేసే విదంగా స్థానిక ఎమ్మార్వో తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగానే హసన్పర్తి డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనిలో పాల్గొన్నవారు ఎం జె ఎఫ్ హసన్పర్తి మండలం గౌరవ అధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ,మాదిగ జర్నలిస్టుల ఫోరం హసన్పర్తి మండల అధ్యక్షులు సందెల రాజు మాదిగ మండల ఉపాధ్యక్షులు రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ హసన్పర్తి మండల అధికార ప్రతినిధి పోగుల రాజకుమార్ మాదిగ హసన్పర్తి మండల ప్రచార కార్యదర్శి ఎర్ర కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీ రామలింగేశ్వర ఆలయం లో ప్రత్యేక పూజలు



**-మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి..**

**ఇల్లంతకుంట నవంబర్: 08(మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం జంగం రెడ్డి పల్లె శ్రీరామలింగేశ్వర ఆలయంలోముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలో భాగంగా పసుల వెంకటి మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుంకుమ అర్చన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన నిర్విఘ్నంగా ముందుకు సాగి ప్రజల ఆశీస్సులతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బడుగు లింగం మండల సీనియర్ నాయకులు కరివేద కరుణాకర్ రెడ్డి జెరీస్ మండల అధ్యక్షులు జెట్టి మల్లేశం ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కాసుపాక రమేష్ మాజీ ఎంపీటీసీ భట్టి చంద్రమౌళి. సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెజ్జంకి శ్రీను. బాల్ రెడ్డి సురేష్. శ్రీకాంత్. శ్రీకాంత్. భూమయ్య సత్యం. రవి. రాకేష్. రమేష్ మధు. మల్లేశం. బాబు. కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టం ఉద్దాల మహోత్సవం



**మహబూబ్ నగర్ . నవంబర్ 08 (మన వార్త ప్రతినిధి )** పండువగా జరిగింది. పల్లమరి గ్రామం లోని మెదర కులస్తులు తయారు, చేసిన చాట లో వడ్డేమన్ గ్రామదళితులు తయారు చేసిన స్వామి వారి పాదుకల(ఉద్దాలు)నువుంచి ఉరేగింపుగా కురుమూర్తి స్వామి ఆలయం కు భారీ బందోబస్తు మధ్య చేర్చారు. ఉద్దాల మహోత్సవలో స్థానిక ఎంఎల్ఏలు మధుసూదన్ రెడ్డి,వాకిటి శ్రీహరి, జడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి,ఆలయ అధికారులు, పాలకమండలిచైర్మన్ గోవర్ధన్ రెడ్డి పాలకమండలి సభ్యులు నాయకులు. పాల్గొన్నారు భజాభజంత్రీలు. గోవిందా నామస్మరణతో కురుమతీ గిరులు ప్రతిధ్వనించాయి. శివసత్తులు సిగాలు, నెమలి కట్టలతో భక్తులు చేసే నృత్యాలు. అక్కటుకున్నాయి. మన రాష్ట్రం నుంచి కాక పక్కనున్నటువంటి కర్ణాటక మహారాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉద్దాల తయారీవడ్డేమన్ గ్రామం లోని దళితులు దీపావళి అమావాస్య నుంచి నియమ నిష్ఠలతో ఉపవాస దీక్ష చేసి ఉద్దాల (స్వామి వారి పాదుకలు)తయారు చేస్తారు. ఉద్దాల మండపంలో దళితులే అర్చకులు గా కొనసాగుతారు. ఈ ఉద్దాల తో వీపు పై కొట్టించుకుంటే పాపాలు, రోగాలు,తొలిగి పోయి. సుఖసంతోషలు,కలుగుతాయి అని భక్తుల నమ్మకం. కురుమూర్తి స్వామి నైవేద్యం, దాసంగంస్వామి వారికి కొత్తమట్టికుండలో అన్నం. కొత్త గురిగిలోపచ్చిపులుసు ను నైవేద్యముగా పెడుతారు. భక్తులు కొత్తగా చేతికి వచ్చిన ధాన్యం తో ఈ నైవేద్యం చేసి భక్తితో స్వామి వారికి సమర్పిస్తారు. కోరిన కోర్కెలు తీర్చే కోనేటి రాయడుకి కోడె మొక్కులు, కోరినకోర్కెలు తీరితే కోడె దూడలను స్వామి వారికి మొక్కులు చెల్లించే ఆనవాయితీ. జాతర మైదానంలో ప్రతి ఏటా అవులసంత జరుగుతుంది.

## కల్వకుర్తి పట్టణంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నవంబర్ 8 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి నియోజకవర్గం పట్టణ కేంద్రంలోని మహబూబ్నగర్ చౌరస్తాలో నల్లమల్ల ముద్దుబిడ్డ గౌరవ శ్రీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగాజరుపుకున్నారు...నల్లమల్ల ముద్దుబిడ్డ శ్రీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు కూడా రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి స్ఫూర్తి సహకారం సూచనతో కల్వకుర్తి నియోజకవర్గంలో కల్వకుర్తి ముద్దుబిడ్డ కసిరెడ్డి నారాయణరెడ్డి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం తో రాష్ట్రము యొక్క సర్వతో ముఖాభివృద్ధికి పాల్పడుతున్న ఏకై క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాల్గొన సాగిస్తున్న రేవంత్ రెడ్డి మరో 10 ఏళ్ల పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండాలని రాష్ట్ర ప్రజలు అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు అనంతరం కల్వకుర్తి ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు.

## డిసిసి కార్యాలయంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**హనుమకొండ నవంబర్ 08(మనవార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా హనుమకొండ లోని, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి, సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, నేషనల్ ఎస్సి డిపార్ట్మెంట్ కో.. ఆర్డినేటర్ పులి అనిల్ కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ-రాజాలి, మానస రాం ప్రసాద్ మాజీ కార్పొరేటర్లు బోద డిన్న, నాసిమ్ జా, డివిజన్ అధ్యక్షులు స్రవంతి, తాళ్లపల్లి సుధాకర్, మనోహార్, కుమార్ యాదవ్, వల్లపు రమేష్ , నల్ల సత్యనారాయణ,సింగరాపు రవి ప్రసాద్, షేక్ అజ్గర్, రవి కిరణ్, సీనియర్ నాయకులు మందల సమ్మయ్య, పులి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేటర్ల నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



శుక్రవారం గద్వాల మున్సిపల్ పరిధిలోని న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఎన్యూమరేటర్ల నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి ఇంటికి స్టికర్ వేసారా లేదా అని పరిశీలించారు. ఇంకా ఎన్ని ఇండ్లు మిగిలి ఉన్నాయనీ మున్సిపల్ మేనేజర్ ను అడగగా ఆయన మ్యాప్ ద్వారా పూర్తి వివరాలను కలెక్టర్ కు వివరించారు. పూర్తి కానీ వార్డులన్నీ ఈరోజు పూర్తి చేయాలని సూచించారు. సర్వేకి అవసరమైన ఫారాలు, ఇతర సామాగ్రి, సందేహాలు తదితర అంశాలపై మరోసారి ఎన్యూమరేటర్లకు కలెక్టర్ స్పష్టంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ మేనేజర్ ఎల్లారెడ్డి, ఎన్యూమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.జారీ చేయు వారు:-డిపిఆర్ఓ/ జోగులాంబ గద్వాల జిల్లా.


## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో దారుణం చోటు..

**-మహిళ శవంపై బంగారు చోరీ**



**గద్వాల నవంబర్ 08(జోగులాంబ ప్రతినిధి):-** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో దారుణం చోటు చేసుకుంది. ఆసుపత్రి మార్చురీలో మహిళ శవంపై బంగారుని దొంగిలించిన సంఘటన కలకలం రేపింది.మృతి చెందిన మహిళ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గద్వాల సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్ లో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మెరిస్సా అనే మహిళ మృతి చెందింది. దీంతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ క్రమంలో మృతి చెందిన మహిళ కుటుంబ సభ్యులు మృతదేహాన్ని పరిశీలించారు.శరీరంపై ఉండాల్సిన బంగారు లేకపోవడాన్ని గమనించారు. రెండు పుస్తెలు,పుస్తగుండ్లు,చెవి కమ్మలు,ముక్కుపుడక,కాలుమెట్టలు లేవని సంబంధిత మార్చురీ సిబ్బందిని అడుగగా మీరే తీసారేమోనని సమాధానం దాటవేస్తున్నారని మృతి చెందిన మహిళ కుటుంబ సభ్యులు వాపోయారు. అసలే తమ పాప చనిపోయిందన్న దుఃఖంలో ఉండగా.. మృతదేహంపై ఉన్న బంగారుని దొంగిలించాల్సిన అవసరం ఏమొచ్చిందని వారు ప్రశ్నిస్తున్నారు. కనీస మానవ విలువలు లేకుండా ఇలా అపహరించడం ఎంతవరకు సబబు అని సంబంధిత వైద్య సిబ్బందిని అడిగారు. పోస్టుమార్టం రిపోర్ట్ లో సైతం వాటి వివరాలను తెలిపామన్నారు సుమారు తులం బంగారు అపహరించారని తెలిపారు. సంబంధిత మార్చురీ సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకొని న్యాయం చేయాలని మృతి చెందిన కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఇల్లంతకుంట నవంబర్: 08(మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా బాణ సంచాలు పేర్చి స్వీట్లు పంపిణీ చేసి బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మండల సీనియర్ నాయకులు అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు మహిళ కార్యకర్తలు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వడ్డీ ఫైనాన్స్ వ్యాపారస్తులపై పోలీసుల కొరడా



**-జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో దాడులు..**
**-సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు.**
**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.ఐపీఎస్....**

సిరిసిల్ల మన వార్త నవంబర్ 07.జిల్లాలో అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై శుక్రవారం రోజున జిల్లా వ్యాప్తంగా పోలీసులు 24 టీమ్ ల గా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా అరుగురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద సుమారుగా 80,00,000/-రూపాయల విలువ గల 216 డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించిన, అధిక వడ్డీలతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.ప్రజలు తమకున్న ఉన్న అత్యవసర పరిస్థితి,తాత్కాలిక అవసరాల కోసం అధిక మొతంలో అవసరంకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు ,అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకుపాల్పడి తమ కుటుంబాలను ఇబ్బందులకు గురి చేయవద్దు అని ఎస్పీ గారు కోరారు.ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలి అని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో తనకు సమాచారం ఇవ్వొచ్చు అని, అలాగే స్థానిక పోలీసు వారికి ,డయల్100 కు పిర్యాదు చేయాలని ఎస్పీ అఖిల్ మహజాన్ కోరినారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఆయన తెలిపారు. చట్ట విరుద్ధంగా, అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గండీడ్



**-మండలం పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ అన్నారు...**
ఈరోజు పెద్దవార్వాల్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి టిపిసిసి సభ్యులు మాజీ సర్పంచ్ పి నరసింహ రావు గారు సొసైటీ డైరెక్టర్ కే బాలస్వామి దిగంబరావ్ మాజీ సొసైటీ డైరెక్టర్ రాజిరెడ్డి పుల్లారెడ్డి చిన్నయ్య పులిందర్ రెడ్డి సీఈఓ ఆశన్న మహమ్మద్ ఖాజా కప్లాపూర్ ఆశన్న కొట్య నాయక్ టిక్య నాయక్ మోహన్ రెడ్డి గుమ్ముడాల చెన్నప్ప చిన్న వెంకటయ్య ఆంజనేయులు గౌడ్ ఏవో ఏ ఈ ఓ శివ లీల గొల్ల ఆశన్న కావలి నారాయణ అక్బర్ షరీఫ్ సాయి కిరణ్ గౌడ్ మమ్మద్ చోటు శెట్టి సంతోష్ కావలి రామచందర్ ఈడిగి లక్ష్మయ్య బంటు కనకయ్య వెంకటేష్ గౌడ్ ఈటె అంజిలయ్య షేక్ మౌలానా నీరటీ మొగులయ్య ధ్యానమోని బాబు బంటు యాదయ్య కావలి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి సింగారం గ్రామంలో రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**శాయంపేట (మన వార్త నవంబర్ 08)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి 55వ జన్మదిన వేడుకలు శుక్రవారం ప్రగతి సింగారం గ్రామంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం బోనపల్లి రఘుపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి ఎల్లవేళలా తోడు ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు వైద్యుల ఆదిరెడ్డి, మోరే రాజయ్య, మోర శ్రీను, కూరాకుల రాజు, బుగులు రవి, గాదం సదయ్య,పోలపల్లి అశోక్,వైద్యుల వెంకట్ రెడ్డి, మూలగుండ్లసందీప్ రెడ్డి, గంగాడు సుధాకర్ రెడ్డి, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, కోసరి కట్టన్న, పిట్టల సంజీవయ్య, ఎలమంచి జయపాల్ రెడ్డి, మోర నరేష్,భూక్య శ్రీనివాస్ బల్ల రమేష్,అల్లే కొమురయ్య, బొడిగ కుమారస్వామి, డాక్టర్ సమ్మయ్య, బోయిన పైడి, బత్తిని కుమారస్వామి, భయగాని రాజు, దూలం చిన్ని మాదారపు అభిలాష్ , మాదారపు చిరంజీవి, కురాకుల సంతోష్, భయగానికి సాంబయ్య, ఎలమంచి ఇంద్రారెడ్డి, బోనపల్లి చిన్న రాజరెడ్డి, మూలగుండ్ల రాజిరెడ్డి, మెతుకు సాంబ రెడ్డి, మెతుకు ఆదిరెడ్డి, కోసరి సమ్మయ్య, లోకలబోయిన రాజు, సామంతుల సురేష్,గోగుల రాజిరెడ్డి, మాదారం సారయ్య , మాదారపు పంగ రాజయ్య, శ్రీను, మషిక భద్రయ్య, తిక్క రమేష్,రాజయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఎమ్మెల్యే సమక్షంలో సిపిఐ పార్టీలో చేరిన మునిసిపల్ కోఆప్షన్ సభ్యులు ఎండీ యాకూబ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 8 (మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్కెషాబీర్ పాషా కొత్తగూడెం మున్సిపల్ కో అప్షన్ సభ్యులు ఎండీ యాకుబ్ ని సిపిఐ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా కో ఆప్షన్ సభ్యులు యాకుబ్ మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గానికి శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషాపలు అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఆకర్షితుడినై నేను కూడా అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామినై పార్టీ ఏ బాధ్యతలను ఇచ్చిన ఆ బాధ్యతలకు కట్టుబడి పార్టీ కోసం రాత్రి పగలు అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు నా మీద నమ్మకంతో పార్టీలోకి ఆహ్వానించిన కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి గౌరవనీయులు కూనంనేని సాంబశివరావు కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి %౦ు% షబీర్ పాషాకి కృతజ్ఞతలు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో ఒకటవ వార్డు కౌన్సిలర్ బోయిన విజయ్ కుమార్ గోనె సురేష్ బాబు పల్నాటి ప్రశాంత్ నట్టే వీరయ్య ఇంజపూరి రాజేశ్వరరావు పసునూటి రమేష్ అజిస్ ఖాదీర్ పెంచాల రాజు సిపిఐ పార్టీ నాయకురాలు పల్నాటి వీణరాణి సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సమక్షంలో పలు ప్రాంతాల నుంచి సిపిఐ పార్టీలో చేరికలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 8 ( మనవార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పేదలు, కష్ట జీవులు, కార్మికుల పార్టీ సీపీఐ, త్యాగాలతో నిర్మితమైన సీపీఐకి ఎదురు లేదు, ప్రజాబలంతోనే వందేళు మనగలిగాం, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజల్లో మమేకమై సేవలందించాలి, ప్రజలకు సేవకుడిగా గుర్తింపు తెచ్చుకున్నా, రాజకీయాలని అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుంది, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని అన్నారు,కూనంనేని సమక్షంలో పలు ప్రాంతాల నుంచి 500 మంది సీపీఐలో చేరారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండాఅజేయంగా నిలుస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుపునరుద్ఘాటించారు. సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ మీటింగ్ హాలులో శుక్రవారం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, కొత్తగూడెం పట్టణ పరిధిలోని వివిధ గ్రామాలు, బస్తీల నుంచి వివిధ పార్టీల్లో, ప్రజా సంఘాల్లో, సామాజిక సంఘాల్లో క్రియాశీలక పాత్రా పోషించిన సుమారు 500 మంది నాయకులు, కార్యకర్తలు కూనంనేని సమక్షంలో సీపీఐలో చేరారు. వీరికి ఎర్ర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేనిమాట్లాడుతూసీపీఐది వందేళ్ల చరిత్ర అని మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా ప్రజాక్షేత్రంలో మనగలుగుతామన్నారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సీపీఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సీపీఐకి ఎదురులేదని, ఇది ప్రజలకు అందించిన సేవల ఫలితమేనన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పార్టీ పటిష్ఠతకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, నియోజకవర్గ అభివృద్దే అంతిమ లక్షంగా శ్రమిస్తున్నారు. వివిధ పార్టీలకు చెందిన, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు చల్లా శకుంతల, చల్లా భాస్కర్, పులి మోహనరావు, ఇమ్రాన్, జమాల్, తేజా, శశి, ఎం.డి యాకూబ్, సబ్బారాపు (బుస్సి) జమీల్, బానోత్ పద్మ, వడ్లూరి రాజారామ్, రమాదేవి, వీరన్న, సురేష్, భావ్ సింగ్, బోడ శ్రీను, జబ్బర్ సింగ్, కొత్తూరు నారాయణ, కట్ట నాగయ్య, పులిచెర్ల విశ్వనాధం, సడియం వెంకన్న నేతృత్వంలో 500 కుటుంబాలు సీపీఐలో చేరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, భూక్యా దస్రు, జి వీరాస్వామి, వంగ వెంకట్, గెద్దాడు నగేష్, జక్కుల రాములు, ధనలక్ష్మి, కౌన్సిలర్లు యూసఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చేపల పెంపకంతో మత్సకారులకు జీవనోపాధి



**-మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ..**

**ఇల్లంతకుంట నవంబర్: 08(మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని మత్స్యకారుల కుటుంబాలకు జీవనోపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చెరువులు,రిజర్వాయర్లలో చేప పిల్లల పెంపకం చేపడుతోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామంలోని అన్నపూర్ణ రిజర్వాయర్ లో శుక్రవారం జిల్లా మత్స్య శాఖ అధికారులు,మండల ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులతో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా ఉ చితంగా చేప పిల్లల పంపిణి చేపట్టిందన్నారు. ప్రస్తుతం ఈ రిజర్వాయర్ లోకి 80 నుంచి 100 మిల్లీ మీటర్ల పొడవు గల చేప పిల్లలను వదిలినట్టు తెలిపారు. గంగపుత్రులు,ముదిరాజులకు మేలు జరిగే విధంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుందన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా మత్సకారుల కుటుంబాలు లబ్ధిపొందాలని కోరారు. మత్స్య రంగంపై ఆధారపడి ఉన్నవారికి అందుబాటులో ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్,మండల పార్టీ అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి,పార్టీ నాయకులు గుడిసె అయిలయ్య యాదవ్,పాశం రాజేందర్ రెడ్డి,పసుల వెంకటి,ఎలగందుల ప్రసాద్,రజనీకాంత్,అంతగిరి,గోపాల్,కరుణాకర్ రెడ్డి,జమాల్,నరేశ్. మత్స్యశాఖ జిల్లా చైర్మన్ రామచంద్రం,అధికారులు,మత్స్యకారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రాగ్స్ కు బానిస కావద్దు



**-సి ఐ చేరాలు**

**హసన్ పర్తి నవంబర్ 8(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** హసన్ పర్తి లో జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు సాయంత్రం 6:00 గంటల నుంచి రాత్రి 8:30 గంటల వరకు హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త చట్టాలను తెలియపరుస్తు, గ్రామాల్లోని యువకులు గంజాయి డ్రగ్స్, గుట్క మత్తు పదార్థాల బారిన పడవద్దని, గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని , తెలుపుతూ, రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు, డయల్100, సీసీటీవీ కెమెరాలు, తల్లితండ్రులను మంచిగ చూసుకోవాలని, అలాగే మూడ నమ్మకాల పై మ్యాజిక్ షో తదితర సామాజిక అంశాల పై పాటల ద్వార వివరిస్తూ, మరియు సైబర్ క్రైమ్ నాటిక ద్వార ప్రదర్శన చేస్తు 1930 సైబర్ హెల్ప్ లైన్ నంబర్ గురించి తెలిపారు. అదేవిధంగా యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ సీఐ వెంకన్న, హసన్ పర్తి సీఐ చేరాలు, ఎస్ఐ దేవేందర్ కానిస్టేబుల్లు, కళాబృందం ఇంచార్జి వాసి నాగమణి, సభ్యులు, విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, నారయణ, విక్రమ్ రాజు, చిరంజీవి, గ్రామ ప్రజలు 200 మంది పాల్గొన్నారు.

# పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పరకాల, నవంబర్ 8 (మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత మొదటి జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ఇచ్చిన 6 గ్యారంటీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ తెలంగాణ ప్రజల ఆశీస్సులతో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న రేవంత్ రెడ్డి కి పరకాల పట్టణ కాంగ్రెస్ తరపున శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కౌన్సిలర్స్ మడికొండ సంపత్, పంచగిరి జయమ్మ, సమన్వయ కమిటీ సభ్యులు ఎక్స్ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, చిన్నాల గోనాథ్, ఎండి రంజాన్ అలీ, బుర్ర రాజమౌళి, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, పబ్బ శ్రీనివాస్, ఒంటేరు శ్రావణ్ కుమార్ , మంద నాగరాజు, బొమ్మకంటి చంద్రమౌళి, మహిళా కాంగ్రెస్ పసుల విజయ రత్నం వసంత ధామ రజిని, దాట్ల కోమల, దుప్పటి రాజేష్, పొట్టి రమేష్, సాదిక్ పాషా, ఎండి ఆలీ, ఎండి షఫీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను తొందర్లోనే తొలగిస్తాం...



**-మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్..**

**జమ్మికుంట, నవంబర్ 08( మన వార్త ప్రతినిధి ):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఏక్కడ ఎటువంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఉ పేక్షించమని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో అక్రమంగా తాత్కాలిక షెడ్ నిర్మించి రోడ్డు స్థలాన్ని అక్రమించుకున్నారని, దానిపై మున్సిపల్ అధికారులు పలుమార్లు చెప్పిన స్థానిక ప్రజా ప్రతినిధి మున్సిపల్ ఉద్యోగులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆయన అన్నారు. వినాయక నిమజ్జనానికి, దుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలకు షెడ్ లను ఏర్పాటు చేసుకున్నారని, నవరాత్రి ఉత్సవాలకు తాత్కాలిక షెడ్ వేసుకోవడం సబబే, కానీ రొడ్డును ఆక్రమించి షెడ్ కట్టుకోవడం సరైనది కాదని కమిషనర్ అయాజ్ అన్నారు. ఫిర్యాదులు వచ్చినాయని, షెడ్ లు పడవుకుండ పలుమార్లు అవకాశం ఇచ్చామని, తొందర్లోనే షెడ్ ను తొలగిస్తామని ఆయన అన్నారు. నిరాదరణ ఆరోపణలు చేయకుండా ఆధారాలతో యుక్తంగా అవినీతి నిరోధక శాఖకు సమాచారం ఇవ్వవచ్చునని, లేదా తన దృష్టికి తీసుకోవచ్చిన చర్య తీసుకుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీ. పీ.ఓ శ్రీధర్, టీ పీ ఎస్ ప్రదీప్ కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు



**హన్మకొండ జిల్లా, నడికుడ నవంబర్ 08 (మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా నడికుడ మండలం నార్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన పుట్టిన రోజు వేడుకల్లో రంగ రంగ వైభవంగా పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరపడం జరిగింది. ముఖ్య అతిథిగా నడికూడ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శనిగరపు సాంబయ్య పాల్గొని స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు సి పి ఆర్ ప్రథమ చికిత్స పైన అవగాహన



**ఇల్లంతకుంట నవంబర్: 08(మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లో సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచన మేరకు ఇల్లంతకుంట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కదిరే శ్రీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఫంక్షన్ హాలులో సి పి ఆర్ ట్రైనింగ్ అవగాహన కలిగించడం జరిగింది. ఇట్టి అవగాహన కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల ప్రజలు వివిధ గ్రామాల యువకులు పాల్గొని ప్రాణాపాయస్థితిలో ఉన్నప్పుడు యాక్సిడెంట్ అయినప్పుడు అకస్మాత్తుగా గుండె ఆగిపోయినప్పుడు లేదా ఆత్మహత్యలకు ప్రయత్నించినప్పుడు ప్రమాదాలకు గురి అయినప్పుడు ఆ క్షణాన కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాటిపైన ఇల్లంతకుంట డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో డెమో నిర్వహణతో పాటుగా అవగాహన కల్పించి అందర్నీ చైతన్యపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కదిరే శ్రీకాంత్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశానుసారము ఈ ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది.

# ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**హనుమకొండ జిల్లా, నడికూడా, నవంబర్ 8 (మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)**

నడికుడా మండల కేంద్రంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన నేతుల ప్రమీల,బండి సుమలత, గుండా సత్యనారాయణ, జంక్కాజువ ఎల్లస్వామి లకి పరకాల శాసనసభ్యులు రేవురి ప్రకాష్ రెడ్డి కల్యాణలక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నడికుడా మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి తలగంప రాజు సీనియర్ నాయకులు కోడెపాక ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...



**జమ్మికుంట, నవంబర్ 8, (మన వార్త ప్రతినిధి) :**జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల శాఖ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతి కోసం ఇచ్చిన మాట ప్రకారం అరు గ్యారెంటీ లు అమలు చేస్తూ రాష్ట్ర పురోగతికి శ్రీకారం చుట్టారని అన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, రైతులకు రెండు లక్షల రుణ మాఫీ, రెండు వందల యునిట్లు ఉచిత కరెంటు ఇస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఇంకా ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య గూడపు సారంగపాణి సదానందం మొలుగూరి సదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జమ్మికుంట యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ అద్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలోనీ కాకాతీయ బిల్డింగ్ వద్ద కేక్ కట్ చేసి,యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, ఎన్ఎస్యుఐ నాయకులు ఎండి. ఇమ్రాన్, బీసీ సెల్ నాయకులు చిన్నింటి నాగేంద్ర, ఎగ్గని శ్రీనివాస్,పూరెళ్ళ రాకేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొతుల శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్,గొట్టే ప్రభుదాస్,చిలువేరు రాజమౌళి, గుర్రపు మురళి,మొలుగూరి సమ్మయ్య,పనికెల శ్రీకాంత్, గుర్రపు ప్రవీణ్,గుల్లి సమ్మయ్య, లోనికి అంజి,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఘోర రోడ్డు ప్రమాదం ఇరువురికి తీవ్ర గాయాలు



**జమ్మికుంట, నవంబర్ 8, (మన వార్త ప్రతినిధి) :** జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలోని చౌరస్తా వద్ద ట్రాలీ,బైక్ ఢీకొన్న సంఘటనలో బైక్ పై వెళుతున్న ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరొక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పూర్తి వివరాలు.. మంథని ముత్తారం మండలంలోని వెంకటేశ్వరపల్లి (ఓడేడు) గ్రామానికి చెందిన చెంచు రమేష్ (30) చంద్రమౌళి అనే ఇద్దరు వ్యక్తులు జమ్మికుంట నుండి వారి స్వగ్రామానికి వెళుతుండగా నాగంపేట గ్రామం వద్ద పల్సర్ బైక్ టి ఎస్ 22%ని% 0074 నెంబర్ గల పల్సర్ బైక్ పై వెళుతుండగా జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామం వద్ద కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామానికి చెందిన ట్రాలి డ్రైవర్ కొప్పుల శంకర్ పత్తి లోడ్ వేసుకుని ఎదురుగా వస్తున్న టాటా ఏసీ ఏపీ 01%ఎ%1186 నంబర్ గల ట్రాలీ ఢీకొనడంతో చెంచు రమేష్ (30) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. చంద్రమౌళి అనే వ్యక్తి తీవ్ర గాయాలు కావడంతో జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో జమ్మికుంట ఎస్సై ఆరోగ్యం పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

# సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ ఎస్సీ సెల్ జాయింట్ మాజీ కన్వీనర్ దొంత రమేష్



**జమ్మికుంట, నవంబర్ 8, (మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. తిరుమల శ్రీవారి పట్టు వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రెండవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్ రెడ్డి తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజల కోసం ప్రజా సంక్షేమ పథకాలు ఎన్నో చెప్పట్టారని ఆయన అన్నారు. రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, విద్య, వైద్య, ఉపాది పై ప్రత్యేక శ్రద్ధ చూపించారని ఆయన అన్నారు. హుజూరాబాద్ నియోజక వర్గ అభివృద్ధికి అత్యదిక ప్రాధాన్యత ఇస్తామని సిఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. హుజూరాబాద్ పట్టణానికి మరింత చేరువై నియోజక అభివృద్ధిపై ప్రజల్లో చేరువ కావాలని, కాంగ్రెస్ మరింత బలోపేతం కావడానికి కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. హుజూరాబాద్ లో దళిత బంధు సంపూర్ణంగా అమలు చేస్తామని, దళితులకు అండగా నిలుస్తామని, ఎవరు ఆందోళన చెందవద్దని సిఎం రమేష్ కు హామీ ఇచ్చినట్లు సూచించారు. రాష్ట్రంలో దళితుల అభివృద్ధికి భాద్యతలు స్వీకరిస్తవా.. తెలంగాణ రాష్ట్రం తరుపున టిటిడి సంధానకర్తగా సేవలు అందిస్తవా.. నిర్ణయం నిదే అని చిరునవ్వుతో సిఎం రేవంత్ రెడ్డి పలకరించినట్లు రమేష్ తెలిపారు